క్లుప్తంగా

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

భువనగిరిటౌన్ : జిల్లాలో పెండింగ్ లో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు. డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వత్తిదారుల భవన్లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ జరిగింది. సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నెమిలే మహేందర్ గౌడ్. గాజుల ఆంజనేయులు. గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్.కొక్కొండ లింగయ్య. జిల్లా సహాయ కార్యదర్శులు అంతటి అశోక్. బత్తిని బిక్షం.పులి బిక్షం పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన అంజయ్య



మంత్రిని కలిసిన అంజయ్య, పలువురు న్యాయవాదులు

భువనగిరిటౌన్ : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం భువనగిరికి చెందిన ప్రముఖ న్యాయవాది నగరం అంజయ్య మర్యాదపూర్వకంగ కలిసారు. ఈసందర్భంగా రాష్ట ప్రభుత్వ వైద్యశాలలో పేద ప్రజలకు అందవలసిన వైద్యానికి అవసరమయ్యే ఏర్పాటు చేయాలని, న్యాయవాదులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్, రాష్ట ఎస్సీ ఎస్టీ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి లావుడే సిద్దు నాయక్, వీరాదాసు వెంకటరత్నం పాల్గొన్నారు

క్రీడల్లో సత్తా చాటాలి

సంస్థాన్ నారాయణపురం : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలని టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో మునుగోడు నియోజకవర్గ స్థాయి వాలీబాల్ లీగ్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 13 వరకు ఎస్ఎన్‌వీఎల్– సీజన్ 2 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నర్రి నరసింహ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మురళీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గడ్డం పెంటయ్య, దోటి జంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం, తెలంగాణ భిక్షం, నాయకులు జక్కిడి ధనవంత్ రెడ్డి, పాండురంగనాయక్, కొండ శ్రీను, గంగాదేవి సత్తయ్య, సిద్దగోని శీను, జినకల కిరణ్, రాజు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న శివరాత్రి కవిత విద్యాసాగర్

చౌటుప్పల్ రూరల్: గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు.మండలంలోని పంతంగి గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్బంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికితీయడానికి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీరిక సంజీవరెడ్డి,సిపిఎం నాయకులు కడగంచి రాజు,బోయ యాదయ్య,రోడ్డ భగత్‌సింగ్,నేరడి మహేష్,రత్నం శ్రీకాంత్,చేకూరి రమేష్,బర్రె పెరియార్ రాజు,సుక్క శ్రీకాంత్,గుడేటి సుర్జీత్,నాగరాజు, లింగస్వామి పాల్గొన్నారు.

మహిళలకు ప్రాధాన్యత



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: కేసీఆర్ హయంలో మహిళలకు రాష్ట్రంలో మంచి ప్రాధాన్యత కల్పించారని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ స్థాయి నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, నాయకులు లింగం, మిట్ట అనిల్‌గౌడ్, గడ్డం చంద్రం, దండబోయిన వీరేశం, దేవపూజ అశోక్ తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో కూడారై ఉత్సవం

రాజాపేట: ధనుర్మాస వ్రత మహోత్సవాల్లో భాగంగా మండలంలోని రేణికుంట సంకల్పసిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి దేశాలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. సోమవారం రోజున శ్రీ గోదా రంగనాథ కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి సరికాదు

- దాడిని ఖండించిన మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు
- భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ధర్నా



భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి తదితరులు



మాజీ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని చూపుతున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

భువనగిరి: భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై శనివారం ఎన్ఎస్‌యూఐ నాయకులు దాడిని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు ఖండించారు. దాడి చేయడాన్ని నిరసిస్తూ భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మళ్లీ రౌడీ రాజ్యం వచ్చిందని ఆరోపించారు. అనంతరం రైతు బజార్ ఎదురుగా రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడే లభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీని దహనం చేశారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు..

ఈ నేపథ్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లే రెండు మార్గాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలతో పహరా ఉంచారు.

కార్యాలయాన్ని పరిశీలించిన నాయకులు

దాడి అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ నాయకుడు క్యామ మల్లేష్ తదితరులు పరిశీలించారు. అదేవిధంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కోల్పుల అమరేందర్, సీపీఎం జిల్లా కార్యాదర్శి ఎండీ జహంగీర్ దాడిని ఖండించారు.

నేడు ధర్నా

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ నాయకుల దాడికి నిరసనగా ఆదివారం భువనగిరి పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు వినాయక చౌరస్తా వద్ద ధర్నాకు పార్టీ కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి హాజరుకానున్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్ రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు.మండలంలోని నేలపట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,స్నేహ భావాన్ని పెంపొందించడానికి దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాలమాకుల నర్సింహ్మ,నాయకులు యాదయ్య,పెద్దగోని రమేష్,మాదగోని శేఖర్,కొడెం రాములు,సప్పిడి సంజీవరెడ్డి,గంగాపురం నగేష్,గుండు రాజు,పబ్బు శివ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వీధులను శుభ్రం చేసిన కళాశాల విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్, చింతబావి గ్రామాలలో శనివారం పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్ కొంగరి కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల, దేవాలయం, వీధులు, పబ్లిక్ ప్రదేశాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు దుర్గం సాయివర్ధన్, జ్యోతి, అధ్యాపకులు సంతోష్, వెంకట్‌రెడ్డి, స్థానికులు ఇటమోని లక్ష్మయ్య, కొండమడుగు రాజు, ముద్దం నర్సింహ, రుద్ర వీరస్వామి ఉన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు



రామన్నపేట : కృష్ణవేణి హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

రామన్నపేట : మండలకేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో శనివారం సంక్రాంతి పర్వదిన వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో ముగ్గులు వేసి అలరించారు. గాలిపటాలు ఎగురవేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి ప్రిన్సిపాల్ శంకర్,ఉపాధ్యాయులు రశీద్, శ్రీనివాస్, మురళీ, నరేష్ పాల్గొన్నారు.

గాయత్రి కళాశాలలో ముగ్గుల పోటీలు

భువనగిరి : పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో శనివారం సంక్రాంతి పండుగను పరిష్కరించుకుని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ముగ్గుల పోటీలతో పాటు బోగి మంటలు వేసి పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్‌బీ మల్లేశం, అధ్యాపకులు, మచ్చ నవీన్, శ్రీకాంత్, పట్టాబీ, ఏ రమేష్, ప్రవీన్‌కుమార్, సిస్టేన్, ఉపేందర్‌రెడ్డి, విజేత పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్, శాంతినికేత్‌స్కూల్‌లో శనివారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాటలు పాడుతూ ఆడుతూ సందడి చేశారు. అలాగే చిన్నారులపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. కాగా గాలిపటాల పోటీలు, సోదమ్మ, రైతు, హరిదాసుల వేషధారణ, సంప్రదాయ దుస్తులు ధరించి నిర్వహించిన సంక్రాంతి వేడుకలు ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌లు చెరుకు లింగస్వామి, ఎడ్ల తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలి



మధుకర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

రామన్నపేట: పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివక్రిష్ణగౌడ్ తెలిపారు. పార్టీ నూతన మండల అధ్యక్షునిగా నియామకమైన బండ మధుకర్‌రెడ్డిని శనివారం మండలకేంద్రంలో ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో వనం అంజయ్య, గునుగుంట్ల సాయన్న, కొరివి వెంకన్న, బట్టె రమేష్, శానగొండ మల్లికార్జున్, బెల్లి లింగస్వామి,పున్న రమేష్, రమేష్,రాములు, శ్రీనివాస్, శివ, గురుకు సైదులు, నోముల శ్రీను, భాస్కర్, సుదర్శన్, సురేష్ పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

గుండాల : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చెన్నబోయిన మల్లయ్య (40) కుటుంబ కలహాలతో శుక్రవారం తన వ్యవసాయ బావి వద్ద క్రిమి సంహారక మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. బావి వద్ద ఉన్న తల్లి యాదమ్మను గమనించి చుట్టు ప్రక్కల రైతుల సహాయంతో ఆటోలో గ్రామానికి తీసుక వచ్చారు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతుని తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతుల కేంద్రంలో అగ్ని ప్రమాదం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రంలో శనివారం ఉదయం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రానికి చెంతనే ఉన్న చెత్త తగలబెట్టడంతో నిప్పు రవ్వలు ఎగిరి పడి ఆయిల్‌లో పడటంతో మంటలు చెలరేగాయి. ఆయిల్ ఫిల్టర్ యంత్రం పూర్తిగా కాలిపోయింది. మంటలు భారీగా ఎగిసి పడుతుండగా స్థానిక అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతుల కేంద్రంలో మంటలను చల్లార్పారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది.

గ్యాస్ లీక్‌తో ఇంట్లో మంటలు

భువనగిరి : గ్యాస్ ఆకస్మికంగా లీక్ కావడంతో మంటలు లేచిన సంఘటన మండలంలోని బస్వాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మచ్చ నవీన్‌కుమార్ ఈ నెల 10న రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో ఉన్న గ్యాస్ అయిపోయింది. దీంతో మరో గ్యాస్ సిలిండర్‌ను గ్యాస్ స్టవ్‌కు పైపు పెట్టే క్రమంలో సిలండర్‌కు ఉన్న సీల్ తీశాడు. వెంటనే ఆకస్మాత్తుగా గ్యాస్ లీక్ అయింది. వెంటనే ఇంట్లో ఉన్న భార్యతో పాటు పిల్లలను తీసుకుని బయటకు వచ్చే క్రమంలోనే ఇంట్లో మంటలు లేచాయి. వెంటనే స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే సుమారు రూ. 2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

ముగ్గురికి గాయాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. పట్టణ కేంద్రానికి చెందిన గురిజ మైసయ్య హైదరాబాద్ మార్గం నుండి జాతీయ రహదారిని డివైడర్ మధ్య నుం డి విజయవాడ మార్గం వైపుకు దాటుతున్నాడు. ఆ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతికి వెళ్తున్న ఎల్‌బీనగర్‌కు చెందిన సురేష్, చక్రవర్తిల ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. విపరీతమైన రద్దీ ఉన్న సమయంలో రోడ్డు దాటుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో మైసయ్యకు కాలు విరగగా బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

వలిగొండ : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు.ఈ ఘటన మండలంలోని అక్కంపెల్లిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలంలోని అక్కంపెల్లి గ్రామానికి చెందిన నారి మల్లయ్య(65) వ్యవసాయం జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం ఇంటి నుంచి తన టీవీఎస్ మోపెడ్ వాహనంపై వ్యవసాయ బావివద్దకు వెళుతుండగా భువనగిరి నుంచి వలిగొండ వైపు వేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో తలకు కాలుకు తీవ్ర గాయాలయై అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృహాహాన్ని ఆస్పతిరకి తలరించి మృతుడి కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యూగందర్ తెలిపారు.

రద్దీ నివారణకు పోలీసుల పకడ్బందీ చర్యలు

చౌటుప్పల్ : హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో రద్దీని నియంత్రించేందుకుగాను పోలీసు శాఖ పకడ్బందీగా చర్యలు చేపట్టింది. వాహనాలు జామ్ అయ్యే పరిస్థితి ఉన్న జంక్షన్‌లను ముందుగానే మూసివేశారు. ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనంగా పెట్రోలింగ్ బృందాలను సైతం రంగంలోకి దించారు. సివిల్, ట్రాఫిక్ పోలీసుల తోపాటు ప్రత్యేక బలగాలు కూడా రంగంలోకి దిగాయి. జంక్షన్‌ల వద్ద స్థానిక జనం రాకపోకలు సాగించడం, ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలు యూటర్న్‌లు చేస్తుండడం కూడా ట్రాఫిక్ జామ్ కావడానికి ప్రదాన కారణంగా గుర్తించారు. ఆ క్రమంలో పట్టణంలోని తంగడపల్లి చౌరస్తాను గురువారం రాత్రే మూసివేశారు. బస్టాండ్ వద్ద ఉన్న జంక్షన్ వద్ద భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సుల యూటర్న్ చేయకుండా నియంత్రించారు. దాంతో ఆయా వాహనాలు వలిగొండ చౌరస్తా వద్దకు వెళ్లి యూటర్న్ చేస్తున్నాయి. ఈ క్రమంలో పట్టణంలో చాలా మేరకు వాహనాలు నిలిచిపోకుండా ముందుకు సాగుతున్నాయి. అయితే సర్వీస్‌రోడ్లు మరమ్మత్తుల్లో ఉండడం చాలా ఇబ్బందిగా మారిందని చెప్పవచ్చు. ఏదేమైనా బోగి రోజు ఉదయం వరకు రద్దీ ఇలాగే కొనసాగే అవకాశాలు ఉన్నాయి. స్థానికంగా ఉన్న ప్రజానీకం, వాహనదారులు అనవసర విషయాలకు రోడ్లపైకి వచ్చి తమ వాహనాల మూలంగా ఇతరులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించొద్దని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను డీసీపీ రాజేష్‌చంద్ర తోపాటు రాచకొండ ట్రాఫిక్ డీసీపీ మల్లారెడ్డిలు పర్యవేక్షించారు. ఏసీపీ పి.మధుసూదన్‌రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షించారు.

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఫ్లెక్సీలకు పాలాభిషేకం

భువనగిరిటౌన్ : చేనేత రంగానికి నిధులు కేటాయింపు చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి నాగేశ్వర్‌రావు ఫ్లెక్సీలకు చేనేత కార్మిక సంఘం అధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. అంతకు ముందు పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రాహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బిక్షపతి, చిక్క వెంకటేశ్వర్లు. ఏశాల అశోక్, నరసింహ ఉన్నారు.

రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం నేతన్న అభయహస్తం పథకంను ప్రకటించడంతో పాటు రూ 168కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రామన్నపేట, సిరిపురం గ్రామాల్లో చేనేత కార్మికులు సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ వనం హర్షినీచంద్రశేఖర్, పెండెం భావనారుషి, గంజి అశోక్, అప్పం లింగస్వామి, సూరెపల్లి చంద్రమోహన్, గంజి గోవర్దన్, చిందం ఉమాకాంతం, రుద్ర గణేష్, తొర్ర రఘు, మిర్యాల నాగార్జున్, నరేష్, శ్రీనివాస్, రమేష్, ధనుంజయ్, శ్రీను, మధు, తులసమ్మ, మణెమ్మ, శోభ, లావణ్య, రుక్కమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: చేనేత కార్మికుల అభివృద్దికొరకు చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నందుకు హర్షం వ్యక్తంచేస్తూ శనివారం పట్టణకేంద్రలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నేతన్న పొదుపు, నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాలను ప్రకటించినందుకు సీఎం, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అసోషియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, కౌన్సిలర్ భోగ భానుమతి, నాయకులు అంకం మురళి, సూరెపల్లి శ్రీనివాస్, రాజారమేశ్, భారత భూషన్, బొమ్మ హరిశంకర్, రుద్ర సూర్యప్రకాశ్, బిట్ల గణేశ్, కూరపాటి భాస్కర్, గుర్రం హేమలత, మెరుగు శశికళ, భోగ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తికి చెందిన చేనేత కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీత శంకర్, వేముల భాస్కర్, బొమ్మ నర్సింహ, నానమాల ఉప్పలయ్య, కొండా లక్ష్మణ్, ఎలగందుల కృష్ణ మూర్తి, గంజి రామకృష్ణ, ఎక్కళాదేవి సిద్దయ్య, రవ్వ జయప్రకాష్, గుండు దయాకర్, వేముల రవీందర్ గపాల్గొన్నారు.



రామన్నపేటలో పాలాభిషేకం చేస్తున్న చేనేత కార్మికులు



భువనగిరిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

రాజాపేట : చేనేత కార్మికులకు నేతన్న చేయూత పథకాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటన చేస్తూ జీఓ విడుదల చేయడంపై హర్షిస్తూ శనివారం మండలంలోని రఘునాథపురంలో మార్కండేయ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బింగి బాలరాజు ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

భువనగిరిటౌన్ : యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని సీపీఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ తెలియజేశారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంపై కార్యకర్తలు దాడి చేయడానికి సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తూ ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శ ప్రతి విమర్శ సహజమని ఆయా సందర్భాలలో పాలకులు చేస్తున్న పనులపైన విమర్శలు చేస్తుంటారన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం ఉన్నారు.

దాడి దుర్మార్గమైన చర్య

చౌటుప్పల్ రూరల్: యాదాద్రి భువనగిరి జిల్లా డీఆర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు చేసిన దాడి దుర్మార్గమైనదని బీఆర్ఎస్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండించారు.రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని విమర్శించారు.పార్టీ కార్యాలయాలపై దాడులు చేసే సంస్కృతి కాంగ్రెస్ మానుకోవాలని హితవుపలికారు.

భూ దందాల్లో తలదూర్చలేదు



మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: భూ దందాల్లో తలదూర్చలేదని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీర్ల అయిలయ్య ఆవేశం, ఆక్రోశంతో మాట్లాడుతున్నారన్నారు. బీర్ల అయిలయ్య భూ దందాను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్ననే బయట పెట్టాడని, దానిని ప్రతిపక్షంగా తాము మాట్లాడితే విప్ ఐలయ్య నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరైంది కాదన్నారు. తాము తొమ్మిదేళ్లలో ఎక్కడ అవినీతికి పాల్పడలేదని, భూ కబ్జాలు చేయలేదన్నారు. సమావేశంలో మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బొట్ల యాదగిరి, బీసు చందర్ గౌడ్, గంగుల శ్రీనివాస్, సట్టు తిరుమలేష్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మన్లు ఇమ్మడి రాంరెడ్డి, మొగులగాని మల్లేష్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గుట్ట కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత సాయి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, కోరె బిక్షపతి, ఎగ్గిడి కృష్ణ, తోటకూరి బీరయ్య, లింగం, బొలగాని లక్ష్మీ నారాయణ, కల్వకొలను సతీష్ రాజ్ పాల్గొన్నారు.

డివైడర్ పైకి దూసుకెళ్లిన లారీ

చౌటుప్పల్ రూరల్: జాతీయ రహదారి–65పై ఉన్న డివైడర్ పైకి ఓ లారీ దూసుకెళ్లింది. మండలంలోని టోల్‌ప్లాజా సమీపంలోని ఆరెగూడెం గ్రామ స్టేజి వద్ద శనివారం ఉదయం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న లారీ ఆరెగూడెం స్టేజి వద్దకు రాగానే డివైడర్‌పైకి దూసుకెళ్లింది.డివైడర్ కు ఉన్న గ్రిల్స్‌ను విడగొట్టి బలంగా ముందుకు వెళ్లి ఆగిపోయింది.దీంతో పెను ప్రమాదం తప్పింది.హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాల మీదకు దూసుకుపోతే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు చెప్పారు. లారీని అడ్డు తొలగించే సమయంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

సంక్షిప్త సమాచారం

క్రికెట్ పోటీలు ప్రారంభం

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకోని జిట్టా బాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆల్వా మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సందిగారి బస్వయ్య, బొమ్మగాని బస్వయ్య, వీరారెడ్డి, కొండల్‌రెడ్డి, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలోగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ను కలెక్టర్ హనుమంత రావు చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ధర్మకర్త కొడితాల కరుణాకర్, ఆలయ పండితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి త్వరగా నిర్మించాలి

రాజాపేట : మండలంలోని బేగంపేట వాగుపై హైలెవల్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. శనివారం మండలంలోని బేగంపేట వాగుపై నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనుల జాప్యంతో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కల్వర్టు తరచూ కొట్టుకపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. కార్యక్రమంలో నాయకులు మూల పోచయ్య, రామస్వామి గ్రామస్తులుపాల్గొన్నారు.

వడ్డె ఓబన్నకు ఘన నివాళి

రామన్నపేట: స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా స్థానిక వడ్డెరసంఘం నాయకులు శనివారం సుభాస్‌సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పల్లపు దుర్గయ్య, దండుగుల సమ్మయ్య, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, దండుగల శివరంజన్, శివరాత్రి సమ్మయ్య, గండికోట రాములు, దండుగుల రాములు, రాజు, రాపోలు ఉపేందర్, అంజయ్య, కృష్ణారావు, దుర్గాప్రసాద్, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం మండల కేంద్రంలో శనివారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎ. ప్రసాద్, మండల అధ్యక్షుడిగా బీఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శిగా అంబటి కిరణ్, ప్రచార కార్యదర్శులుగా జి. మల్లేశం, ఎం. నరేందర్, సలహాదారులుగా వి. శ్రీనువాస్, లక్ష్మయ్య, ఎం. నరేందర్ ఎన్నికయ్యారు.

బస్టాండ్‌లో సంక్రాంతి రద్దీ

భువనగిరిటౌన్ : సంక్రాంతి పండుగ నేపథ్యంలో సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలతో భువనగిరి బస్టాండ్ శనివారం కిక్కిరిసింది. ప్రభుత్వం పాఠశాలలు, గురుకులాలతో పాటు జూనియర్ కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకెళ్తున్నారు. అదేవిధంగా భువనగిరితో పాటు హైదరాబాద్‌లో నివసిస్తున్న ప్రజలు సొంత గ్రామాలకు వస్తుండడంతో బస్టాండ్ రద్దీగా మారింది. బస్సులు సమయానికి ఉండడం లేదని ప్రయాణికులు అంటున్నారు. ఇక తొర్రూరు వెళ్లే బస్సులు బైపాస్ నుంచి వెళ్తున్నట్లు రాయిగిరి వద్ద ప్రయాణికులు ఎక్కాలని భువనగిరి బస్టాండ్ కంట్రోల్ రూం అధికారులు సైతం ప్రకటించడం చర్చనీయశంగా మారింది. జిల్లా కేంద్రం బస్టాండ్‌కు బస్సులు రాకపోవడం ఏంటని అశ్చర్యపోతున్నారు. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను అశ్రయిస్తున్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

వలిగొండ : సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఎఫ్ ఎస్ సీ ఏ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు మొదటి రోజు శనివారం కొనసాగాయి. ఈ క్రీడలను మాజీ వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ప్రారంభించారు. కార్యక్రమంలో పోలేపాక నాగేందర్, కొండూరు భాస్కర్ గౌడ్, గంజి చండీ ప్రసాద్, ఐటిపాముల ప్రభాకర్, కాసుల వెంకటేశం, కూర శ్రీనివాస్, ఎక్కలదేవి శ్రీనివాస్, పోలేపాక సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ శనివారం నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల కరుణాకర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కిష్టఫర్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో గాజుల యాదగిరి, మంటి రమేష్, పిట్టల విజయ లక్ష్మి, చేర్యాల సుగుణమ్మ, కొత్త రాం చెంద్రమ్, పబ్బు లక్ష్మయ్య, స్వామి, లింగయ్య, నర్సింహ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పటిష్టత కృషి చేస్తా

వలిగొండ : భారతీయ జనతా పార్టీ పటిష్టతకు కృషిచేస్తానని రెండవసారి మండల అధ్యక్షుడిగా నియమితులైన బోళ్ల సుదర్శన్ అన్నారు. శనివారం ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ నిర్వహించిన సమావేశంలో తనను మండల అధ్యక్షుడిగా నియమించారని తెలిపారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పంచాయతీ నేపథ్యంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి స్వగ్రామైన మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో గల ఆయన ఇంటి వద్ద శనివారం రాత్రి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, మోత్కూరు ఎస్ఐ డి.నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో హోమం

రాజాపేట : ముక్కోటి ఏకాదశి పుసర్కరించుకుని మండలంలోని బేగంపేట గ్రామంలో శనివారం శ్రీమద్భగవద్గీత హోమాన్ని హరేరామ హరేకృష్ణ భక్తబృందం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చెదిదీపు రాములు సంకల్పంతో ప్రతీ నెల పౌర్ణమి ముందు వచ్చే ద్వాదశిరోజున శ్రీమద్భగవద్గీత హోమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రగుంట జయ జనార్ధన్, నీల మంజుల నర్సింహులు, పగడాల హరినాథ్ పాల్గొన్నారు.